క్లుప్తంగా

ఘనంగా గంగమ్మ తల్లి మండప ప్రతిష్ఠ

పెనుగొండ: సిద్ధాంతం వశిష్ట గోదావరి తీరం కేదారీఘాట్ వద్ద గంగమ్మ తల్లి ఆలయ మండప ప్రతిష్ఠ మహోత్సవం సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగాది వేడుకలను ప్రారంభించారు. సిద్ధాంతం అగ్ని కుల క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం

పెనుగొండ: మత సామరస్యానికి రంజాన్ మాసం ప్రతీక అని మాజీ మంత్రి చెరుకువాడ శ్రీ రంగనాథరాజు తనయుడు చెరుకువాడ నరేష్ రాజు అన్నారు. రంజాన్ మాసం పురస్కరించుకుని పెనుగొండ మండలం, సిద్ధాంతం మసీదులో సోమవారం రాత్రి ముస్లిం సోదరులతో కలిసి ఆయన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. మండల వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నల్లిమిల్లి బాబిరెడ్డి, ఎంపీటీసీ చిన్నం ఏడుకొండలు, గ్రామ పార్టీ అధ్యక్షుడు జుత్తుగ దామోదరం, గుత్తుల రాముడు, గంటి నాగరాజు, కవురు వెంకటేశ్వర్లు, కంకిపాటి రాజశేఖర్, ముస్లిం పెద్దలు షేక్ అమిన్, మహమ్మద్ చాన్, మహమ్మద్ బాబ్జి, మహమ్మద్ హుస్సేన్, మహమ్మద్ కలిషా పాల్గొన్నారు.

దాతల సహకారంతో డిజిటల్ గది నిర్మాణం

మొగల్తూరు: పేరుపాలెం సౌత్ గ్రామంలోని చల్లావారి మెరకలో దాత అందించిన ఆర్థిక సహ కారంతో ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ తరగది నిర్మించారు. సోమవారం దాత కుటుంబీకులు మొగల్తూరులో మాట్లాడుతూ తమ సోదరుడు చల్లా బెనర్జీ అదే పాఠశాలలో ఐదో తరగతి వరకు విద్యనభ్యసించి ప్రస్తుతం హైదరాబాద్‌లోని నార్త్ ఆంగ్లియా ఎడ్యుకేషన్ ఇండియా అనే కంపెనీలో ఉన్నత స్థితిలో ఉన్నాడని బెనర్జీ తమ్ముడు లక్ష్మణ్ కుమార్ తెలిపారు. గ్రామంలోని పాఠశాలలో డిజిటల్ రూమ్ ఏర్పాటు విషయమై కంపెనీ దృష్టికి తీసుకువెళ్లడంతో యాజమాన్యం స్పందించి రూ.11.61 లక్షలు ఆర్థిక సహాయం అందించిందన్నారు. దీంతో డిజిటల్ రూమ్‌తో పాటు కంప్యూటర్, ప్రింటర్, ఇన్వర్టర్, ప్రొజెక్టర్, కుర్చీలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

లక్ష్యాలు పూర్తి చేయని సిబ్బందిపై చర్యలు

పాలకొల్లు అర్బన్: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా ఇచ్చిన లక్ష్యాలను సక్రమంగా పూర్తి చేయని ఆరోగ్య సిబ్బంది చర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారి డా.డి మహేశ్వరరావు హెచ్చరించారు. పాలకొల్లు మండలం దగ్గులూరు సచివాలయం వద్ద సోమవారం నిర్వహించిన ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రత్యేక శిబిరాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఏఎన్ఎం, ఆశ వర్కర్లు సక్రమంగా విధులు నిర్వహించాలని సూచించారు. మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ అడ్డాల ప్రతాప్‌కుమార్, డాక్టర్ నవ్యజీవన్, 104 డివిజనల్ కోఆర్డినేటర్ ఎంవీపీఎస్ఎన్ మూర్తి, ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, పీహెచ్ఎన్ పి ఎలిజబెత్ పాల్గొన్నారు.

అమ్మవార్ల ఆలయాల్లో వార్షికోత్సవ పూజలు

పెనుమంట్ర: జుత్తిగ గ్రామంలోని కనకదుర్గమ్మవారి 44వ వార్షికోత్సవ కార్యక్రమాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉదయం అమ్మవారికి శాంతి పూజలు నిర్వహించిన అనంతరం చండీహోమం నిర్వహించారు. 9వ తేదీన ఉగాదిని పురస్కరించుకుని అమ్మవారికి కుంకుమార్చనలు, 10న ఆలయ ఆవరణలో అఖండ అన్నసమారాధన నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వెలగలవారిపాలెంలో పైడవ చెరువుగట్టుపై వేంచేసి యున్న ధనలక్ష్మి అమ్మవారు 14వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, నవగ్రహ పూజ, కలశారాధన అనంతరం అమ్మవారికి కుంకుమార్చనలు, చండీ హోమం నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో అన్నసమారాధన నిర్వహించారు. పిట్ల వేమవరానికి చెందిన మండ సత్యనారాయణరెడ్డి చందన దంపతుల ఆధ్వర్యంలో హోమం, పూజలు నిర్వహించారు.

సంక్షేమానికి పట్టం కట్టండి

మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: పేదల అభ్యున్నతి కోసం ఆహర్నిశలు పాటు పడి సంక్షేమాన్ని అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి మరోసారి పట్టం కట్టాలని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. ఎన్నికల శంఖారావంలో భాగంగా సోమవారం ఆచంట మండలం వల్లూరులో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి ప్రదాతకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు, ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారాం, మాజీ ఎంపీపీ మట్టా ఆనంద్ కుమార్, సొసైటీ చైర్మన్ నారిన వీర వెంకట సత్యనారాయణ, ఎంపీటీసీ ఏడిద రామలక్ష్మి, మైలే ఏసురత్నం, ఏనుగుపల్లి వరప్రసాద్, బొక్కా శ్రీను, కుసుమే సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ పెచ్చెట్టి సత్యనారాయణ, బూలా ప్రసాద్, రాగాన శ్రీను మట్టా శ్రీమన్నారాయణ, కన్వీనర్లు జక్కంశెట్టి చంటి, నల్లిమిల్లి బాబి రెడ్డి, పలివెల శ్రీను పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చిన జగనన్న

పెనుమంట్ర: రాష్ట్రంలో మహిళల పేరుతో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి మహిళల ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదేనని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. సోమవారం ఆమె పెనుమంట్ర జెడ్పీటీసీ కర్రి గౌరీ సుభాషిణితో కలిసి ఆలమూరు, సత్యవరం గ్రామాల్లో ఫ్యాన్ గుర్తుకే రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా చెరుకువాడ శ్రీరంగనాథరాజును, ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాలను గెలిపించాలని కోరారు. ఆలమూరు ఆమె పుట్టిన ఇల్లు కావడంతో ఇంటింటికీ వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. సర్పంచ్ మేడపురెడ్డి వెంకట రమణ త్రిమూర్తులు, ఎంపీటీసీ సభ్యులు పలివెల ఆకాలత, ఉపసర్పంచ్ వై సుబ్బిరెడ్డి, గ్రామ అధ్యక్షుడు ద్వారంపూడి వెంకట నారాయణరెడ్డి, గండి నాగేశ్వరరావు, కేవీ సత్యనారాయణరెడ్డి, సత్యవరం ఎంపీటీసీ సభ్యులు గెడ్డం ఈశ్వరుడు, మార్టేరు ఉపసర్పంచ్ కర్రి వేణుబాబు, గ్రామ అధ్యక్షుడు స్వామి, సూర్యారెడ్డి, కొత్తల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



పెనుగొండ: వల్లూరులో మహిళలకు అభివాదం చేస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



పెనుమంట్ర: ఆలమూరులో ఓట్లు అభ్యర్థిస్తున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుకు మద్దతు



తూర్పుపాలెంలో శ్రీరంగనాథరాజుకు మద్దతు పలుకుతున్న బీసీ మహిళలు

పెనుగొండ: ఇచ్చిన హామీని ఏనాడూ అమలు చేయని చంద్రబాబును నమ్మితే ప్రజలంతా పూర్తిగా మోసపోతారని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమాన్ని పూర్తిగా నిలిపి వేస్తారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు తెలిపారు. మార్టేరుకు చెందిన 100 మంది శెట్టి బలిజ మహిళలు, మార్టేరు సిద్ధి వినాయక ఆటో యూనియన్‌కు చెందిన సభ్యులు తూర్పుపాలెంలో సోమవారం శ్రీరంగనాథరాజును కలిసి మద్దతు పలికారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్రి గౌరీ సుభాషిణి, వలంటీర్ల కన్వీనరు కర్రి అనురాధా జోగిరెడ్డి, మార్టేరు సర్పంచ్ మట్టా కుమారి, గుడాల గోపి, కర్రి జోగిరెడ్డి, సూర్యభాస్కర్ రెడ్డి, సత్తి వెంకటరెడ్డి, పాలసత్తి రామిరెడ్డి, బాపూజీ రెడ్డి, నందీశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, విక్రమ్, నాగేష్, మదన్ రెడ్డి, గంగిరెడ్డి, కృష్ణ రెడ్డి, తాత రెడ్డి, సత్తి నాగిరెడ్డి పాల్గొన్నారు

జగనన్న నాయకత్వాన్ని బలపర్చండి



జగన్నాథపురంలో ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్‌తో కలిసి ఓట్లు అభ్యర్థిస్తున్న కృష్ణంరాజు

మొగల్తూరు: రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరేలా ఆదర్శవంతమైన సంక్షేమ పాలన అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి బలపర్చాలని అసెంబ్లీ అభ్యర్థి ప్రసాదరాజు కుమారుడు ముదునూరి శ్రీ కృష్ణంరాజు ఓటర్లను కోరారు. ప్రజాశ్వీరాద ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని జగన్నాథపురంలోని పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ముందుగా గ్రామంలోని ఉన్నత పాఠశాల ప్రాంతానికి చేరుకున్న ఆయనకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అదే పంచాయతీలోని కాలువ మొగ ప్రాంతంలో ఆయన ఇంటింటికీ వెళ్లి జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు జగన్నాథపురంలో చేసిన అభివృద్ధిని, లబ్ధిదారులకు అందిన సంక్షేమ పథకాలను వివరించారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి కోసం మీ అమూల్యమైన రెండు ఓట్లను అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజుకు, పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాలకు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రచారంలో ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర బీసీ సామాజికవర్గానికి చెందిన నాయకుడు వేండ్ర వెంకటస్వామి, సర్పంచ్ సరిపల్లి శ్రీ లక్ష్మి హర్షిత, ఎంపీటీసీ సభ్యులు మంతెన పాండు, లింగం ఏసుబాబు, స్థానిక నాయకులు, ఎస్ఆర్‌కే రాజు, తోటకూర శివాజీ రాజు, సరిపల్లి సుబ్బరాజు, తిరుమాని సుబ్బారావు, అల్లూరి రంగరాజు, నడింపల్లి సుబ్బరాజు, వేగి బాబి, కోడెల్లి వెంకట్రావు, వర్ధనపు విజయ్‌కుమార్, రేవు నారాయణ మూర్తి, కవురు సుబ్రమణ్యం సరిపలి ప్రసాదరాజు, తన్నీడి గిరి, పడవల సత్యనారాయణ, చినిమల్లి చందు పాల్గొన్నారు.

వైఎస్ జగన్ పాలనపై ప్రజలకు పూర్తి విశ్వాసం

వెంకటాపురంలో గుడాల గోపి ఇంటింటి ప్రచారం



పాలకొల్లు మండలం వెంకటాపురంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)



యలమంచిలిలంకలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన వారికి ఆహ్వానం పలుకుతున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

పాలకొల్లు అర్బన్: సీఎం జగన్ పరిపాలనపై రాష్ట్ర ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) చెప్పారు. పాలకొల్లు మండలం వెంకటాపురంలో సోమవారం గుడాల గోపి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో పేద కుటుంబాల్లో ఆర్థిక స్వావలంబన కలగడం కారణంగానే సీఎం జగన్‌పై ప్రజలు ప్రేమాభిమానాలు కురిపిస్తున్నారని స్పష్టం చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కారణంగా ప్రజల్లోకి ధైర్యంగా వెళ్లి ఓటు అడిగే హక్కు వైఎస్సార్ సీపీ నాయకులకుందన్నారు. టీటీడీ పాలక మండలి సభ్యుడు మేకా శేషుబాబు మాట్లాడుతూ సీఎం జగన్ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం ద్వారా ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించారన్నారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న గుడాల గోపిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శేషుబాబు కోరారు. ప్రచారంలో గుడాల గోపి భార్య మంగతాయారు పాల్గొని తన భర్తను గెలిపించాలని కోరారు. సర్పంచ్ పెన్మెత్స శృతి, గ్రామ పెద్ద పెన్మెత్స వివేక్‌వర్మ, గ్రామ కమిటీ అధ్యక్షుడు పరసా సూరిబాబు, గ్రామ పార్టీ నాయకులు పెదపాటి రాంబాబు, పరసా నరసింహమూర్తి, కుంచె విజయ్‌బాబు, మండల పరిషత్ మాజీ ప్రతిపక్షనేత చిట్టూరి ఏడుకొండలు, మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు పాల్గొన్నారు.

జగనన్న పథకాలే ప్రజాకర్షకాలు

యలమంచిలి: ఐదేళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆకర్షితులైన వారంతా పార్టీలకు అతీతంగా జగనన్నను ఇష్టపడతున్నారని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) చెప్పారు. మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు, యలమంచిలిలంక సర్పంచ్ వల్లభు సాయి వెంకట నరసింహారావు నాయకత్వంలో యలమంచిలిలంక గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులు సోమవారం వైఎస్సార్ సీపీలో చేరారు. వారందరికీ వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) వైఎస్సార్ సీపీ జెండాలు కప్పి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఆరిమిల్లి హరిబాబు, ఆరిమిల్లి వెంకన్నబాబు, వాక అమూల్యరావు, పెసంగి దుర్గారావు, పెసంగి శ్రీను, కొల్లు రాంబాబు, పెసంగి చిరంజీవి, కండిబోయిన బాబులు, కండిబోయిన శ్రీను, కుక్కల యుగంధర్, కట్టా కాశి విశ్వేశ్వరరావు, వెలిగట్ల ఏసుదాసు, కండిబోయిన నాగరాజు, బొర్రా సత్యనారాయణ, వాకా మణి, కండిబోయిన యువకుమార్ ఉన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దంపనబోయిన వెంకటరత్నం, శిరగాలపల్లి, పెనుమర్రు, కాజ పడమర, కట్టుపాలెం సర్పంచ్‌లు చిలుకూరి సుబ్బారావు చౌదరి, కవురు గోపి, పాలంకి శ్రీనివాసరావు, పొన్నమండ నాగరాజు నియోజకవర్గ జేసీఎస్ కన్వీనర్ ఉచ్చుల స్టాలిన్, జగతాడి గంగరాజు, వల్లభు రంగబాబు, బద్దే రాజభూషణం ఉన్నారు.

జోరుగా ఎన్నికల ప్రచారం

పోడూరు: వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపి కుటుంబ సభ్యులు ఎన్నికల ప్రచారంలో ఎంతో ఉత్సాహంగా దూసుకెళ్తున్నారు. రావిపాడులో సోమవారం గోపి సతీమణి మంగతాయారు, కుమారుడు సాయిబాలాజీ ప్రచారం నిర్వహించారు. తన భర్తను ఎమ్మెల్యేగా గెలిపించాలంటూ గోపి సతీమణి మంగతాయారు, నాన్న గారికి ఒక్కసారి అవకాశం ఇవ్వండి అంటూ ఆయన తనయుడు సాయి బాలాజీ గ్రామాల్లో ఇంటింటికీ పర్యటిస్తున్నారు. ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తూ నిర్వహిస్తూ ప్రత్యేకాకర్షణగా నిలుస్తున్నారు.

సోమేశ్వరునికి మహారుద్రాభిషేకం

పెనుమంట్ర: మాస శివరాత్రి సోమవారం పురస్కరించుకుని జుత్తిగ గ్రామంలో ఉమావాసుకి రవి సోమేశ్వరస్వామికి సోమవారం మహారుద్రాభిషేకాలు నిర్వహించారు. పార్వతి, కనకదుర్గమ్మ అమ్మవార్లకు కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రామకృష్ణశర్మ గణేష్ వాసు, పవన్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. మాస శివరాత్రిని పురస్కరించుకుని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నర్సాపురం పార్లమెంట్ అభ్యర్థిని గూడూరి ఉమాబాల, జగదీష్ దంపతులు జామున సోమేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. పార్వతి, కనకదుర్గమ్మ అమ్మవార్లకు కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో శ్రీవల్లీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి , శ్రీలక్ష్మీజనార్ధన స్వామి వార్లను దర్శించుకున్నారు.

పోస్టల్ బ్యాలెట్‌పై సర్వ సన్నద్ధం

పెనుగొండ: ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ అవకాశం ఉందని, నియోజకవర్గంలో ఓటు కల్పించేందుకు యంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధమైందని ఆచంట నియోజకవర్గ ఎన్నికల అధికారి, పర్యాటక శాఖ రీజనల్ డైరక్టరు విస్వామి నాయుడు అన్నారు. సోమవారం ఆచంటలో ఎన్నికల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులకు ముందస్తుగా ఫాం-12 జారీ చేసినట్లు వివరించారు. ఈ నెల 10, 12వ తేదీల్లో ఆచంట నియోజకవర్గ స్థాయిలో ఎంవీఆర్ జూనియర్ కళాశాలలో నిర్వహించే తొలి శిక్షణ కార్యక్రమంలో పోస్టల్ బ్యాలెట్‌పై అవగాహన కల్పిస్తామన్నారు. ఆచంట తహసీల్దారు కార్యాలయంలో ఆచంట, పోడూరు మండలాలకు చెందిన సెక్టార్ అధికారులకు సోమవారం స్వామి నాయుడు ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు.

అభివృద్ధి, సంక్షేమ పాలనకు ఓటు వేయాలి



కొప్పర్రులో ఎన్నికల ప్రచారం చేస్తున్న చీఫ్‌విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం రూరల్: మీ ప్రాంతంలో, మీ కుటుంబంలో జరిగిన అభివృద్ధిని చూసి వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు ఓటర్లను కోరారు. నరసాపురం మండలంలోని కొప్పర్రులో సోమవారం బద్దావారిపేట నుంచి ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా వచ్చిన వెంటనే విప్లవాత్మక మార్పులు చేసి ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేశారని గుర్తు చేశారు. ప్రసాదరాజు గడప గడపకూ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తూ ఎన్నికల ప్రచార కరపత్రాలను అందజేశారు.

● భర్త గెలుపు కోరుతూ భార్య ప్రచారం

చిట్టవరంలో తన భర్త ముదునూరి ప్రసాదరాజును గెలిపించాలంటూ ఆయన సతీమణి ముదునూరి శారదావాణి గ్రామంలోని పలు ప్రాంతాల్లో గడప గడపకు తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా గెలిపించాలని కోరారు. చినమిల్లి నర్సింహరావు (బాబులు), పోలిశెట్టి మధు, అందే కవికుమార్, సర్పంచ్ నల్లి వరలక్ష్మి, రావి బ్రహ్మాజీ, యాదంరెడ్డి సూరిబాబు, పోలిశెట్టి బాబా, పోలిశెట్టి గోపీనాథ్, బద్దా విజయకుమార్, చింతపల్లి నర్సింహారావు, పాకా బద్రం, పాకా వెంకయ్య పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

పాలకొల్లు అర్బన్: నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై జిల్లా విద్యాశాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ సుందర్ డిమాండ్ చేశారు. పాలకొల్లు మండలంలోని ప్రైవేటు పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా రెండు పూటలా తరగతులు నిర్వహిస్తున్నట్లు సోమవారం గుర్తించి యాజమాన్యంతో మాట్లాడి విద్యార్థులను ఇళ్లకు పంపించే ఏర్పాటు చేశామన్నారు.